JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | సోమవారం 06-10-2025
Medchal - Malkajgiri | Monday 06-10-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 130 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 130 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com



## ఈనెల 16న శ్రీశైలానికి మోదీ

### ఆలయ అభివృద్ధికి 1,657 కోట్ల సాయం కోరనున్న దేవస్థానం



**ఈ నెల 16న శ్రీశైలం మల్లన్న దర్శనానికి ప్రధాని మోడీ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఆలయ అధికారులు.. ఆలయ అభివృద్ధికి నూతన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ప్రధాని మోడీని కలవనున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయ అభివృద్ధికి రూ.1,657 కోట్లు కేటాయించాలని కోరడంతో పాటు.. 5,362 ఎకరాల భూమి సమస్య పరిష్కారం కోసం కేంద్రం సాయంకు విన్నవించనున్నారు.**

**జయభేరి, న్యూఢిల్లీ:**


మోడీ శ్రీశైల పర్యటన సందర్భంగా ఆలయ అభివృద్ధికి కొత్త ప్రతిపాదనలు ఉన్నాయి. ఉజ్జయిని మహాకాళ్, కాశీ విశ్వనాథ్ కారిడార్ లాగా శ్రీశైల క్షేత్రంలో కూడా ఒక కారిడార్, న్యూ కాంప్లెక్స్, మండపాల నిర్మాణం ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త క్యూ కాంప్లెక్స్ కోసం రూ.90 కోట్లు, గంగాధర మండపం నుండి నంది మండపం వరకు సాలు మండపాల నిర్మాణానికి రూ. 65 కోట్లు ఖర్చు చేయాలని భావిస్తున్నారు. అలానే కైలాస మానస సరోవరంఏనుగుల చెరువు కట్ట అభివృద్ధికి రూ. 25కోట్లు, కైలాస కళా క్షేత్రానికి రూ.25కోట్లు ఖర్చు చేయనున్నారు. కొత్త ప్రసాదాల తయారీ పోటు నిర్మాణానికి రూ. 13కోట్లు, సామూహిక అభిషేక మండప నిర్మాణానికి రూ. 10కోట్లు ఖర్చు చేయాలని భావిస్తున్నారు. సిద్ధరామప్ప కొలను అభివృద్ధి పనులకు రూ.95 కోట్లు చేసేందుకు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు.

## కరూర్ తొక్కిసలాటపై కీలక వ్యాఖ్యలు

**నటి, బీజేపీ మహిళా నాయకురాలు ఖుష్బూ కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీకే చీఫ్ విజయ్ కరూర్ ర్యాలీలో తొక్కిసలాటపై పలు ఆరోపణలు చేశారు. విజయ్ కోసం ఎంతమంది జనం వస్తారో తెలిసినా ప్రభుత్వం.. సరైన ఏర్పాట్లు చేయలేదని ఆమె ఆరోపించారు. నటుడు, టీవీకే చీఫ్ విజయ్ ర్యాలీకి సరైన స్థలం కేటాయించలేదన్నారు.**

**జయభేరి, న్యూఢిల్లీ:**

ఇది ప్లాన్ క్రియేట్ చేసిన ప్రమాదంగా ఖుష్బూ పేర్కొన్నారు. నిర్లక్ష్యం వల్లనే ఈ తొక్కిసలాట జరిగిందన్నారామె. జరిగిన ప్రమాదం సృష్టించిన విపత్తులా కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా సీఎం మౌనం వీడి ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు ఖుష్బూ. కరూర్ లో టీవీకే ర్యాలీ సందర్భంగా జరిగిన ఘటనలో 41 మంది మృతి చెందగా.. పలువురికి తీవ్రంగా గాయపడ్డారు. మృతిచెందిన వారిలో చిన్నారులు, మహిళలే ఉన్నారు. ఈ ఘటన అందరినీ కలిచి వేసింది.



## కురుపాం, అనంతపురం ఘటనలపై నివేదిక ఇవ్వండి



2 లో

**కురుపాం, అనంతపురం ఘటనలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. మంత్రి సంధ్యారాణి, అధికారులతో సీఎం మాట్లాడారు. కురుపాం బాలికల గురుకులంలో విద్యార్థులకు అస్వస్థతపై మంత్రితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై అధికారులు తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు. సీఎం ఆదేశాలతో మంత్రి సంధ్యారాణి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. బాలికల గురుకుల పాఠశాలలో 85 మంది పచ్చకామెర్ల బారినపడ్డారు. వారికి విశాఖ కేజీహెచ్, ఇతర ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు.**



# జూబ్లీహిల్స్ బైపోల్ టెన్షన్

## అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్, బీజేపీ తర్జనభర్జన..

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎవరు?. బీఆర్ఎస్ క్లారిటీగా ఉంది. సానుభూతి అస్త్రంతో మనల్ని ఎవడ్రా బీట్ చేసేది అన్న ధీమాతో ఉంటే.. కాంగ్రెస్, బీజేపీకి మాత్రం.. అభ్యర్థి వేటలో నిమగ్నం అయ్యాయి. క్యాండేట్ సెలక్షన్‌కు తర్జనభర్జన పడుతున్నాయి. మరి ఈ రెండు పార్టీల్లో పోటీకి సుముఖంగా ఉంది ఎవరు?. 2 జాతీయ పార్టీలు ఎవరి పేర్లను పరిశీలిస్తున్నాయి.**

**జయభేరి, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ బైపోల్.. షెడ్యూల్‌కు ముందే కాక రేపుతోంది. ప్రధాన పార్టీల్లో టెన్షన్ పుట్టిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే క్యాంపెయిన్ ప్రారంభించింది. మాగంటి సతీమణి సునీతకు టికెట్ కేటాయించి.. జోరుగా ప్రచారం నిర్వహిస్తుంది. సానుభూతి అస్త్రాన్ని జోడించి.. జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి కుటుంబానికి అండగా ఉండాల్సిన సమయం వచ్చిందంటున్నారు బీఆర్ఎస్ నేతలు.. జూబ్లీహిల్స్‌లో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో ఉన్నాయి అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీ.. రెండు పార్టీలు ఈ ఎన్నికను ప్రస్టేజ్‌గా తీసుకుని.. కమిటీలు, సబ్ కమిటీలు, సర్వేలు, సమీక్షలతో బిజీగా మారాయి. అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టాయి. కాంగ్రెస్ త్రిమెన్ కమిటీ నుంచి ఇప్పటికే లిస్ట్ ఖరారైనట్లు తెలుస్తుంది. లిస్ట్‌లో ముగ్గురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, CN రెడ్డి పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తున్నటు తెలుస్తుంది. బీఆర్ఎస్ సానుభూతిని బ్రేక్ చేస్తూ పార్టీని గెలుపు తీరాలవైపు తీసుకెళ్లే వారికోసం తీవ్రంగా కసరత్తు చేస్తుంది కాంగ్రెస్. సో ఎలిమినేషన్ తర్వాత ఎవరు ఫైనల్ అవుతారన్నది హస్తం పార్టీలో గుబులు రేపుతుంది. బీఆర్ఎస్ సానుభూతితో వచ్చినా, బీజేపీ మరో వ్యూహంతో వచ్చినా.. కంటోన్మెంట్ ఫలితాలే

...మిగతాది 2 లో



## ప్రభుత్వం తీరుపై కేటీఆర్ మళ్లీ ఫైర్

- సిటీ బస్సు చార్జీల పెంపు దుర్మార్గం అని ఆగ్రహం

**జయభేరి, హైదరాబాద్ :**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మళ్లీ మండిపడ్డారు. ప్రభుత్వం మళ్లీ సామాన్యుల నడ్డి విరుస్తుందని విమర్శించారు. జంట నగరాల్లో బస్ ఛార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమన్నారు కేటీఆర్. మధ్య తరగతి జేబులు కొల్లగొట్టడానికే సీఎం రేవంత్ ఈ నిర్ణయిం తీసుకున్నారని అన్నారు. ఫ్రీ బస్సు పథకం తస్సుమన్నదని.. అందుకే దీవాళ తీసిన ఆర్టీసీని గట్టెక్కించడానికి పేద జనంపై బర్డెన్ వేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచారని కేటీఆర్ ఫైరయ్యారు. ఇలా ఒకేసారి బస్సు ఛార్జీలు పెంచితే జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల పరిస్థితేంటని ఆయన ప్రశ్నించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బ్రతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలన్నారు కేటీఆర్. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ24 టిక్కెట్ చార్జీలను పెంచారని. ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. రాజధానివాసుల నడ్డివిరిచి ప్రతి నిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోందన్నారు కేటీఆర్...

## పంచాయతీ ఎన్నికలపై రేవంత్ సర్కారు ప్లాన్B సిద్ధం

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా? జరగవా? అన్న అంశం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఓ వైపు ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ రిలీజ్ చేసింది. మరో వైపు ప్రభుత్వం ఖరారు చేసిన రిజర్వేషన్లను సవాల్ చేస్తూ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల విచారణ పెండింగ్‌లో ఉంది. ఈ నెల 6వ తేదీన సుప్రీంకోర్టులో విచారణ ఉంది. ఈ నెల 8న హైకోర్టులో విచారణ జరగనుంది.**



**జయభేరి, హైదరాబాద్ :**

న్యాయస్థానాలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాయన్న అంశంపై ఆశావహులతోపాటు ప్రధాన పార్టీల్లో ఆందోళన నెలకొంది. ఈ నెల 9 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ప్రచారం ప్రారంభించి ముందుకెళ్లాలా? లేక న్యాయస్థానం నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడాలా? అన్న చర్చ సాగుతోంది. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా ప్లాన్Bని సిద్ధం చేసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

...మిగతాది 2 లో

## కాంగ్రెస్ అధికారంలో మర్కటాల పెత్తనం..!?

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## కురుపాం, అనంతపురం ఘటనలపై నివేదిక ఇవ్వండి

అనంతపురం శిశుసంరక్షణ కేంద్రంలో పసికందు మృతిపై మంత్రి సంధ్యారాణితో సీఎం మాట్లాడారు. రెండు ఘటనలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సిబ్బంది మధ్య వివాదంతో బిడ్డకు పాలు పట్టకపోవడమే మృతికి కారణమని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు సంబంధిత అధికారులు పసికందు మృతికి అనారోగ్యమే కారణమని చెబుతున్నారు.

**మంత్రి అచ్చెన్నాయుడి ఆరా..**

కురుపాం గురుకుల పాఠశాలలో బాలికలకు అస్వస్థతపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కలెక్టర్, వైద్యారోగ్య శాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు వైద్య సిబ్బందిని పంపాలని సూచించారు. ఏకలవ్య, గురుకులాల్లో శుభ్రత, ఆహార నాణ్యతపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ బైపోల్ టెన్షన్

జూబ్లీహిల్‌స్‌లోనూ రిపీట్ అవుతాయంటున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. మరోవైపు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు, కోఆర్డినేటర్లతో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఎవరికి టికెట్ ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందన్న అంశంపై ఆరా తీశారు. సోమవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం.. ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ సైతం.. బై పోల్ పోరుకు సై అంటుంది. బీజేపీకి బ్రాండ్‌గా భావించే అర్బన్ ఏరియా కావడం, యువత ఎక్కువగా ఉండటంతో.. ఉప ఎన్నికలో గెలుస్తామన్న ధీమాతో ఉన్నారు. బీజేపీలోనూ అభ్యర్థి ఎంపిక కోసం త్రిమెన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఇవాళ బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ నుంచి రేసులో దీపక్ రెడ్డి, కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ పేర్లున్నాయి. వీరిలో ఎవరిని ఫైనల్ చేస్తారన్నది తేలాల్సి ఉంది. గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ మాత్రమే గెలిచింది. సో.. సిటీ బీఆర్ఎస్ దే అన్న ధీమాతో గులాబీ పార్టీ ఉంది. సునీతపై ఉన్న సానుభూతిని గెలిచే దమ్మున్న నేత కోసమే.. కాంగ్రెస్, బీజేపీ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తుంది.

## పంచాయతీ ఎన్నికలపై రేవంత్ సర్కారు ప్లాన్B సిద్ధం

ఎట్టి పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ న్యాయస్థానం ప్రభుత్వం ఇచ్చిన జీవోను కొట్టివేస్తే వెంటనే పాత రిజర్వేషన్ల ముందుకు వెళ్లాలన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. గత ప్రభుత్వం బీసీలకు 23% రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలను నిర్వహించింది. రిజర్వేషన్లను పెంచుతూ సర్కారు తీసుకువచ్చిన జీవోను కోర్టు కొట్టివేస్తే వెంటనే అధికారులు పాత పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ముందుకెళ్లనున్నారు. బీసీలకు 43 శాతానికి పెంచిన రిజర్వేషన్లను తగ్గిస్తూ మార్పులు తేనున్నారు. ఎస్సీ, ఎస్టీ, జనరల్‌కు రిజర్వ్ అయిన స్థానాల్లో ఎలాంటి మార్పులు ఉండదని చెబుతున్నారు. కేవలం బీసీ రిజర్వ్ అయిన స్థానాలే ఇప్పుడు జనరల్‌కు మారుతాయని చెబుతున్నారు. అందులో కూడా మహిళా రిజర్వేషన్లు మారవని అంటున్నారు. ఎవరైనా రిజర్వ్ అయిన స్థానం నుంచి బీసీ అభ్యర్థి పోటీకి సిద్ధం అయితే.. రేపు ఒక వేళ రిజర్వేషన్లు మారినా ఎలాగూ జనరల్ అవుతుంది కాబట్టి పోటీ చేసే అవకాశం ఉంటుందని గమనించాలని చెబుతున్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆలోచన అదే?..**

ఒక వేళ బీసీ రిజర్వేషన్లను పెంచుతూ సర్కారు ఇచ్చిన జీవోను కోర్టులు అంగీకరించకపోతే పార్టీ పరంగా అవకాశం ఇవ్వాలన్నది కాంగ్రెస్ ఆలోచనగా తెలుస్తోంది. ఇతర పార్టీలు బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేయనుంది. తద్వారా బీసీల రిజర్వేషన్ పెంపుకు తాము కట్టుబడి ఉన్నామని చాటాలన్నది పార్టీ ప్లాన్‌గా తెలుస్తోంది.

**నెల రోజులు ఆగుతారా?..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతానికి పెంచడం కోసం ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టానికి సవరణ చేసింది. ఇందుకు సంబంధించిన బిల్లు అసెంబ్లీ ఆమోదించిగా.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. బిల్లుపై గవర్నర్ ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ క్రమంలోనే ప్రభుత్వం జీవో తీసుకువచ్చింది. ఈ అంశాన్ని ఇటీవల హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లుకు జీవో ఎలా తీసుకువస్తారని అడిగింది. గవర్నర్లు తమ వద్దకు రాష్ట్ర ప్రభుత్వాలు పంపించిన బిల్లులపై 90 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీం ఆదేశాలు ఉన్నాయి. ఒక వేళ వారు గడువులోగా నిర్ణయం తీసుకోకపోతే బిల్లు ఆమోదం పొందినట్లుగానే భావించాల్సి ఉంటుందని తేల్చి చెప్పింది. ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంచాయతీరాజ్ బిల్లును పంపి ఇప్పటికే 65 రోజులు అయ్యింది. మరో 25 రోజులయితే సుప్రీం చెప్పిన గడువు పూర్తవుతుంది. అప్పటిలోగా గవర్నర్ నిర్ణయం తీసుకోకపోతే చట్టం డీఫాల్ట్‌గా అమల్లోకి వస్తుందని, అప్పుడు ఎన్నికలకు వెళ్లడం సులభమని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. హైకోర్టు జీవోను కొట్టేస్తే ఆ ఆప్షన్‌ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

## మియాపూర్‌లో దారుణం..

**కన్న కూతురిని వేధింపులకు గురి చేసిన కన్నతల్లి, సవతి తండ్రి**



✍ **జయభేరి, హైదరాబాద్ :**

మియాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది. అభం శుభం తెలియని మూడేళ్ల కన్న కూతురిని తన తల్లి సవతి తండ్రితో కలిసి వేధింపులకు గురి చేసింది. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్‌పేట్ ప్రాంతంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 1వ తేదీన బయట ఆడుకుంటున్న చిన్నారి ఒంటిపై గాయాలను స్థానికులు గమనించారు. ఆ గాయాల గురించి వారు చిన్నారిని ఆరా తీయగా.. సవతి తండ్రితో కలిసి తన తల్లి ప్రతిరోజు దారుణంగా కొడుతోందని, వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. చిన్నారి ఒంటిపై గాయాలు ఉండడంతో స్థానికులు తీవ్రంగా స్పందించారు. వెంటనే మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. ఈ మేరకు విచారణ అనంతరం చిన్నారి కన్నతల్లి షబానా నాజ్విన్, సవతి తండ్రి జావేద్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా, చిన్నారిని మొదటగా పోలీసులు వసతి గృహానికి తరలించారు. రెండు రోజుల తర్వాత ఆ చిన్నారిని కన్న తండ్రి, బాబాయ్ ఇంటికి తిసుకెళ్లారు. ఇదిలా ఉండగా, ఓల్డ్ హాఫీజ్ పేట్ ప్రాంతానికి చెందిన షబానా నాజ్విన్ కుటుంబ సమస్యలతో భర్త నుంచి విడిపోయింది. ఆ తర్వాత తన మూడేళ్ల కూతురితో కలిసి ఉంటుంది. ఈ సమయంలో ఆమెకు జావేద్ పరిచయమవ్వగా.. అతనితో కలిసి ఉంటుంది. ఈ సమయంలోనే చిన్నారిని వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలపై చిన్నారిని ఆరా తీయగా.. అసలు విసయం బయటపడింది.

# కాంగ్రెస్ అధికారంలో మర్కటాల పెత్తనం..!?

**అయ్యా బాబోయ్.. కోతులు చంపేస్తున్నాయి సారు.. కోతుల విశ్వరూపానికి బలైపోతున్న జనం.. జిల్లాస్థాయి మండల స్థాయి అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించే నిర్ణయాలు తీసుకోవాలి... గ్రామంలోని పెద్దలు గ్రామస్తులు కలిసి ఏక నిర్ణయం తీసుకొని కోతుల బెడద నుంచి గ్రామాన్ని రక్షించుకోవాలి... రాను రాను ఇటుకుల పహాడ్ గ్రామంలో మనుషుల కంటే కోతులే ఎక్కువ పోతాయా!?**

**ఇక అసలు కథ చదవండి... మనుషులు అడవిలో నివసించినప్పుడు మనుషులతో పాటు జంతువులు కూడా నివసించేవి. నాగరిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పొందిన తర్వాత మనుషులు ఇల్లు కట్టుకొని నివసించడం అలవాటు చేసుకున్న తర్వాత అడవి జంతువులు అడవిలో నివసించాయి. ఇదంతా ఒకప్పుడు కానీ చెరువులు మాయం చేస్తున్నాం అడవులను నరికేస్తున్నాం చెట్లను పెంచకుండా బిల్డింగులు మేడలు మిద్దెలు కట్టుకుంటున్న o.. మంచిది మరి అడవిలోని ఈ మూగ జీవాలు ఎక్కడికి వెళ్లాలి. జన స్రవంతిలో కలిసిన ఈ మర్కటాలు మనుషులను బ్రతకనిస్తాయా!? కోతుల బెడద పోవాలంటే ఏం చేయాలి? దీనిపై గ్రామస్తులు గ్రామ పెద్దలు ప్రభుత్వ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటే మంచిది!? అనే విషయంపై "జయభేరి" సీనియర్ జర్నలిస్ట్ సంధిస్తున్న సమగ్ర విశ్లేషణ...**

✍ **జయభేరి, నల్లగొండ జిల్లా :**



నల్లగొండ జిల్లాలోని శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామంలో కోతుల గొడవ అంతా ఇంత కాదు. మూకుమ్మడిగా దాడి చేస్తూ వృద్ధులపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. గత కొంతకాలంగా శాలిగౌరారం మండలంలోని ఇటుకుల పహాడ్ గ్రామంలో కోతుల సంఖ్య రోజురోజుకు వృద్ధి చెందుతూ ఉందన్న భయం వెంటాడుతున్న దీనిపై చర్యలు తీసుకుంటామని గ్రామ పెద్దలు ఒక ఆలోచనకు వచ్చిన ఏమైందో ఏమో తెలియదు కానీ ఆ ఆలోచన ఆచరణాత్మకంగా అడుగులు ముందుకు వేయలేదు... దీని ఫలితంగా ఇటుకుల పహాడ్ గ్రామంలో మాల కులానికి చెందిన సంద పద్మమ్మ అలాగే సంద దానమ్మ అనే వృద్ధులపై కోతులు విచక్షణారహితంగా దాడి చేసి కొరికిపారేసాయి... వాస్తవానికి ఈ మహిళలు ఇద్దరు కోతులను కొట్టడానికి వెళ్లలేదు కానీ జీవన క్రమంలో వారి పని వారు చేసుకుంటున్నప్పుడు అక్కడ ఒక చిన్న కోతి అరవడం మొదలు పెట్టడంతో ఆ అరుపు విన్న పెద్ద కోతి మూకలు మూకుమ్మడిగా దాడి చేసి వీరిని విచక్షణ రహితంగా కొరికి పడేశాయి... కోతుల బెడద ఉంది అని తెలిసినప్పటికీ ప్రస్తుతం ఈ గ్రామంలోనే కాదు తెలంగాణలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో ఇదే వరుస. వాస్తవానికి కోతులను పట్టుకొని అడవిలో వదిలేసే వాళ్ళు వచ్చారని గతంలో ఇటుకుల పహాడ్ గ్రామంలో డప్పు చాటింపు వేయించినప్పటికీ, ఏమైందో ఏమో తెలియదు గానీ ఆ విషయం అలాగే అంతరించిపోయింది. కానీ కోతుల మూక రోజురోజుకు వృద్ధి చెందుతూ ఎస్సీ కాలనీలోనే కాకుండా గ్రామం మొత్తంలో ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారుతూ ఉండడం అలవాటుగా మారిపోయింది. ఒకవైపు వీధి శునకాలు మరోవైపు దాడి చేసే మర్కటాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే మౌలిక వసతుల కల్పనలో ఈ గ్రామం వెనుకబడిపోయింది అని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు.

అసలే సర్పంచి లేక ఇబ్బంది పడుతున్న ఈ గ్రామంలో అధికారాలు ఎవరు తీసుకోవాలి అనే ఆలోచన ప్రజలకు కలగవచ్చు. పంచాయతీ సెక్రటరీగా ఉన్న అధికారి తగు చర్యలు తీసుకుంటున్నప్పటికీ తగినంతగా గ్రామస్తుల నుండి సహాయ సహకారాలు లేకపోవడం వల్లనే తనేం చేయలేకపోతున్నాను అని బాధపడుతుండడం ఒక అందుకు మనం ఆలోచించాల్సిన విషయం.. ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య తత్ సంబంధాలు మెండుగా ఉండాలి. అధికారులతో ప్రజలు మమేకమైనప్పుడే



✍ **కడారి శ్రీనివాస్**
**సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),**
**తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు**

ప్రజల మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి జాప్యం లేకుండా పనులు ముందుకు సాగుతాయి. ఈ నేపథ్యంలో ఒక్క శాలిగౌరారం మండలంలోనే కాదు తెలంగాణ పలు జిల్లాల్లో కూడా ఇదే సమస్య భారీగా ఉంది.

**ఎందుకు కోతుల సమస్య మనుషులకు చుట్టుకుంటుంది..!?**

**నిజమే అరణ్యంలో ఉండే కోతులు మానవారణ్యంలోకి అడుగుపెట్టి మనుషులను కొరికి పారేస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం అంతరించిపోతున్న అడవులు చెరువులు పూర్తిగా కనుమరుగైపోవడమే.. ఒకవైపు చెరువులు కబ్జా కోరల్లో చిక్కుకుంటూ ఇంకోవైపు అడవులు పూర్తిగా నాగరిక సమాజంలో అభివృద్ధి పేరుతో అడవులను నరికేయడం ద్వారా అడవిలో నివసించే పలు రకాల జంతువులు గ్రామాల్లోనికి ఏకబడుతున్నాయి. ఇలా వచ్చిన వాటి ద్వారా ప్రజల జీవన విధానంలో భయాందోళనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే ఈ గ్రామంలో వయసు మళ్ళిన వారు ఎక్కువగా ఉండడం వారికి చేతకాక పోవడం వలన కోతులు వారిపై తిరగబడి దాడి చేయడానికి కూడా వెనుకాడడం లేదు. అంతేకాదు పండుగ ఏదో ఒకటి జరుపుకుందామనుకుంటే పండ్లు గాని ఫలాలు అప్పలు ఇలా ఏది కనపడినా మనుషుల నుండి గుంజుకునే వరకు ఈ కోతుల మూక వెనకడుగు వేయదంటే అతిశయోక్తి కాదు. కోతుల మూక ఒక్కొక్కడిగా రావు గుంపులు గుంపులుగా వస్తాయి. మనుషుల్లాగే అవి ఆలోచనశక్తి అతి తెలివి వాటికి ఎక్కువగా ఉంటుంది. దాడి చేసే సమయంలో మనిషిని ఎంత భయానకంగా భయపెడుతుందంటే మనిషి ఆ భయానికి సగం సచ్చిపోయే విధంగా భయపడతాడు. కోతులను తరిమేయడానికి ఇప్పటికైనా గ్రామస్తులతో పాటు గ్రామ పెద్దలు ఒక నిర్ణయానికి రావాలి. మండల జిల్లా అధికారులు కూడా సత్వరమే నిర్ణయం తీసుకోవాలి.**

ప్రజాస్వామ్య పాలనలో ప్రజల మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైన అధికారులకే ఆ చెడ్డ పేరు వస్తుంది కాబట్టి అధికారులు ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి వెంటనే ఈ సమస్యపై పరిష్కారానికి కృషి జరపాలి. శాలిగౌరారం లోని మండల అధికారులు సరైన నిర్ణయం తీసుకొని అన్ని గ్రామాల్లోని కోతుల దాడి నుండి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు ఆవేదనను వెలిబుచుతున్నారు. ఇది ఇలాగే సాగితే గ్రామంలో ప్రజల కంటే కోతుల సంఖ్య ఎక్కువ పోతుంది అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు... కాంగ్రెస్ పాలనలో కోతుల పరిపాలన అంటే ఇది ఓ కామెంట్ గానే మిగిలి పోతుందా లేదంటే ఈ సమస్యకు పరిష్కారం ప్రభుత్వం లోని అధికారులు త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తారా లేదా వేచి చూడాలి....

## అక్రమ మద్యంపై ఎక్సైజ్ శాఖ నిఘా



✍ **జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 5:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది.సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుండి నామినేషన్లు స్వీకరిస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అక్రమ మద్యం రవాణాను అడ్డుకునేందుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అప్రమత్తమైంది. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం రాకుండా ప్రత్యేక నిఘా పెట్టింది. మద్యం దుకాణదారులకు నియమావళిపై అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగరా మోగింది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ రెడీ అయ్యింది. ఈ నెల అనగా అక్టోబర్ 9వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని ఎన్నికల సంఘం తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు, అబ్కారీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎక్కడికక్కడ ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబ్కారీ శాఖ కీలక ప్రకటన చేసింది.. తెలంగాణలో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో అబ్కారీ శాఖ అలర్ట్ అయ్యింది. రాష్ట్రంలో అక్రమ మద్యాన్ని అరికట్టేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల నుండి తెలంగాణలో అక్రమంగా మద్యం ప్రవేశించకుండా చూడటం కోసం సరిహద్దుల్లో ఉన్న అన్ని తపాలా, పోలీస్, ఎక్సైజ్ స్టేషన్లను అలర్ట్ చేశారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 34 ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని.. 139 పోలీస్ స్టేషన్లలో గుడుంబా తయారీ, అమ్మకం, సరఫరా మీద ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ కు నల్లబెల్లం మద్యం, ఇతర అక్రమ మద్యం రాకుండా తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఏపీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గట్టి నిఘా ఏర్పాటు చేస్తున్నారుఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. అబ్కారీ శాఖ అధికారులు.. మద్యం దుకాణదారులను అలర్ట్ చేస్తున్నారు. అక్రమ మద్యం అమ్మకం వల్ల తలెత్తే సమస్యలు, ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం మాత్రమే దుకాణాలను తాత్కాలికంగా మూసి వేస్తామని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తెలంగాణలోని మొత్తం 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎలక్షన్ జరగనుంది. అక్టోబర్ 9న నామినేషన్ల ప్రక్రియతో మొదలయ్యే ఎన్నికల సమరం.. నవంబర్ 11వ తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియతో ముగియనుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి.

# ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక భరోసా

- విద్యార్జనలో ఎలాంటి ఆర్థిక భారాలు అడ్డుకావు. రాబోయే రోజుల్లో కూడా గణేష్‌కు అన్ని విధాలా తోడుగా ఉంటాం ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్.



**జయభేరి, వరంగల్ :**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల గ్రామానికి చెందిన అరుముల్లా గణేష్ తన చిన్ననాడే తల్లిదండ్రులను కోల్పోయి మేనమామ సౌరం దాసు వద్ద పెరిగి చదువుకుంటూ ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఆర్థిక ఇబ్బందులు గణేష్ విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారకూడదని భావించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ గణేష్‌కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "విద్యార్జనలో ఎలాంటి ఆర్థిక భారాలు అడ్డుకావు. రాబోయే రోజుల్లో కూడా గణేష్‌కు అన్ని విధాలా తోడుగా ఉంటాం" అని హామీ ఇచ్చారు. వైద్యరంగంలో గణేష్ భవిష్యత్తులో సమాజానికి సేవలు అందించాలని ఆశీర్వదించారు. స్థానిక నాయకులు గణేష్ పరిస్థితిని ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టడం గణేష్ కుటుంబానికి, గ్రామస్తులకు నూతన ఆశలు నింపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్‌ను సన్మానించి భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గణేష్ చదువుకు మరింత సాయం అందించేందుకు నగరంలోని దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. గణేష్ కుటుంబ సభ్యులు, మిత్రులు ఎమ్మెల్యే నాగరాజుకి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్య, ప్రతిభకు అండగా నిలిచిన వారి మానవతా స్ఫూర్తి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, కాంగ్రెస్ నాయకులు మన్నె బాబురావు, వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ మహమ్మద్ నేహాల్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, మాణిక్యం, అభిషేకం, సౌరం టోనీ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన TVS స్కూటీ వాహనాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**జయభేరి, కొండమల్లేపల్లి :**
కొండమల్లేపల్లి లో మాజీ ఎంపిటిసి కడారి సైదులు యాదవ్ TVS షో రూమ్ లో TVS ఐ క్యూబ్ తీసుకున్న BRS దేవరకొండ మండల షోషల్ మీడియా ఇంచార్జ్ గుండాల వెంకట్ యదవ్ నూతన TVS స్కూటీ వాహనాన్ని ప్రారంభించిన BRS జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ గుండాల వెంకట్ యాదవ్ నూతన TVS స్కూటీ వాహనాన్ని నడిపి ప్రారంభించి.. గుండాల వెంకట్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్యాల రవికుమార్ యాదవ్, పులిపాటి సన్నీ, ముత్యాల చందు యాదవ్ ఆర్టీసీ జబ్బు వెంకటయ్య, R@B సీనియర్ అసిస్టెంట్ నేనావత్ కిషన్ నాయక్, కృష్ణ, Sk నిరంజన్, గుంటోజు రాజు, కడారి మల్లేష్ యాదవ్, నేనావత్ నాగార్జున, మాండన్ విజయ్ సింగ్ దొంగర్ ప్రతాప్, బీనమోని శివ యాదవ్, తులసి రామ్, బొడ్డుపల్లి కోటేష్, గొట్టుముక్కుల శివ, పోలమోని గిరి గౌడ్, సురేష్, కడారి అమరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థ రసాయనిక జలాలను తోడించాలి

- భూగర్భ జలాల నాశనానికి కారణం అవ్వుతున్న రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి డిమాండ్




**జయభేరి, పరవాడ:**
పరవాడ మండల కేంద్రమైన పరవాడ భరిణికం గ్రామాల మధ్య మొల్లోడు గడ్డలు అక్రమంగా బరి తెగించిన రాంకీ యాజమాన్యం వ్యర్థ రసాయన జలాలను విడుదల చేయడం వలన భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయని వ్యవసాయం పడడం లేదని వెంటనే రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి. సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మొల్లోడు గడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులు సైతం ముక్కు మూసుకొని ప్రయాణించవలసిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఫిర్యాదు చేసినప్పుడు పిసిబి అధికారులు తూతు మంత్రంగా రాంకీ యాజమాన్యానికి నోటీస్ ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య ఈ ప్రాంతాన్ని పరిశీలించారని తీసుకున్న చర్యలు ఏమిటో అర్థం కాలేదని అన్నారు. రాష్ట్రస్థాయి అధికారులు రాంకీ యాజమాన్యానికి అడుగులకు మడుగులు ఉన్నారని ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే కూటమి నేతలు రాంకీ యాజమాన్యానికి అండగా నిలవడం వల్లనే ఈ రకంగా వాయు, జల కాలుష్యానికి రాంకీ యాజమాన్యం కారణమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని గని శెట్టి హెచ్చరించారు.



## యువత ఆదర్శంగా తీసుకోవాలి

- 130వ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సంధించిన మారథాన్ రన్నర్ చాలమలశెట్టి నాగభూషణం రావుని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్

**జయభేరి, ఉప్పల్ :**
74 ఏళ్ల వయసులో అమెరికాలోని బోస్టన్ లో జరనున్న 130వ అంతర్జాతీయ బోస్టన్ మారథాన్ రేసుకు అర్హత సాధించిన మల్లాపూర్ వాస్తవ్యుడు చాలమలశెట్టి నాగభూషణం రావుని అభినందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్. ఈ సందర్భంగా నాగభూషణంని శాలువతో సత్కరించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 74 ఏళ్ల వయసులో కూడా అర్హత సాధించడం ధ్వారా యువతకు స్ఫూర్తినిచ్చారని, వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అంతర్జాతీయ వేదికల పైన భారత దేశం తరపున మరిన్ని మారథాన్ రేసు పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, యాకుబ్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి శోభాయాత్ర విజయవంతం

**జయభేరి, నల్గొండ జిల్లా :**
దేవరకొండలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శోభయాత్ర కన్నుల పండగ ఎంతో వైభవంగా చెక్కభజనల చే, కోలాటాలచే, చిన్నపిల్లల నృత్యాలతో, దేవుని భక్తి పాటలతో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వైభవంగా శోభాయాత్రను నిర్వహించినారు. శోభాయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ఆలయ కమిటీ వారు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం మహిళా సభ్యురాలు తదితరులు పాల్గొని విజయవంత చేసినారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎస్సీ, బిసి లకు రిజర్వేషన్‌లు కొనసాగించాలి




**జయభేరి, గార్ల, అక్టోబర్ 5:**
నిరంతరం ప్రజలతో సంబంధాలు కలిగి, ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ నాయకులు, శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేందుకు సమయాత్తం అయి, సత్తా చాటాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మంగపతిరావు భవనంలో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన సిపియం పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ, కార్మిక, కర్షక, బడుగు, బలహీన వర్గాల పక్షాన సిపిఎం అలుపెరగని పోరాటం చేస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తూ, ఎన్నికల తరువాత వాటిని తుంగలో తొక్కేయడం పెట్టుబడిదారి పార్టీలకు ఆనవాయితీగా మారిందని అన్నారు. నీతి, నిజాయితీకి మారుపేరైన సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరాస్వామి, ఇమ్మడి గోవింద్, మల్లెల నాగమణి, జె.సత్యం, కై.బాబు, ఎస్.కె.మౌలానా, ఈ.రాము, జి.శ్రీను, శాఖ కార్యదర్శులు వి.కొండయ్య, జిల్లా శ్రీను, రామయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**జయభేరి, దేవరకొండ :**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన్ నందు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం లోని ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రశంసా పత్రం అందించి వారికి సన్మానించడం జరిగింది. ఈ వేడుకలో సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని దేశాన్ని చక్కదిద్దే బాధ్యత గురువుల పైనే గురుతర బాధ్యత ఉంటుదని, తల్లి, తండ్రి మొదటి గురువు అయితే ప్రపంచాన్ని ఏలే శక్తి, సామర్థ్యాలను, జ్ఞానాన్ని ప్రసాదించే రెండవ గురువు ఉపాధ్యాయుడు అని కొనియాడారు. ఉపాధ్యాయుడు విద్యార్థులకు చరిత్రను మార్చే విధంగా జ్ఞానాన్ని అందిస్తూ పవిత్రమైనటువంటి విద్యను ఉన్నత శిఖరాలకు చేరే విధంగా తయారు చేయాలని కోరారు. అందరికీ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లేటి భాస్కరాచారి వరికుప్పల శీను, రంజాన్ బేగ్ జాతీయ అవార్డు గ్రహీత లౌడ్య భాషానాయక్ శేరిపల్లి జయలక్ష్మి, రెడ్డి కోటేశ్వరరావు, తోటపల్లి శ్రీను, ఎండి అబ్దుల్ కలాం, పావురాల కొండల్ యాదవ్, శివగౌడ్, లింగయ్య, అంకం చంద్రమౌళి, తాటికొండ నరసింహ, సిగ శీను, మెరుగు శీను, అద్దంకి శీను మరియు వివిధ పాఠశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీతలు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేష్ ఎన్నిక



**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 05:**
కుమ్మరి సంఘం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి చెందిన జాగిల్లపురం మహేష్‌ను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓరుగంటి గోపాల్, దరిపెల్లి ప్రవీణ్ కుమారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. కుమ్మరి సంఘం యువజన విభాగం సభ్యులను ఒక్కతాటిపైకి తెచ్చి కుమ్మరి సంఘం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కుమ్మరులను బీసీ బీ నుండి బీసీఏలో మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. యువత అన్ని రంగాల్లో ఎదుగుతూనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అవకాశం ఉన్నచోట యువత పోటీలోకి దిగాలని అన్నారు.

## నూతన ఎన్నిక కాబడిన పెన్షనర్స్ సంఘం కార్యవర్గమునకు సన్మానం




**జయభేరి, దేవరకొండ :**
దేవరకొండ స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండకు ఇటీవల ఎన్నిక కాబడిన కార్యవర్గంనకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీనివాసగౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు పెన్షనర్స్ సేవాసదనం నందు శాలవాలతో సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ దేవరకొండ పెన్షనర్స్ సంఘం వారు తమ స్వంత డబ్బులతో ఇంత పెద్ద భవనం నిర్మించుకోవడం ఆనందదాయకం, దీని వెనుక కార్యవర్గం కార్యదీక్ష, సభ్యుల సమస్యల పరిస్కారం ద్వార వారి మనసులను గెలుచుకొని ఇతోధికముగా చందాలు కూడగట్టి కార్యాలయం నిర్మాణం చేయడం చాలా సంతోషాన్ని ఇస్తుంది మరియు గత కార్యవర్గాని తిరిగి ఏకగ్రీవముగా ఎన్నుకోవడం వారి కార్యదీక్షకు నిదర్శనం అన్నారు. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగనూరు లింగయ్యలు మాట్లాడుతూ మా సంఘ సభ్యులు మమ్మలను తిరిగి ఎన్నుకోవడం మరియు జాతీయ సంక్షేమ సంఘం వారు సన్మానం చేయడం మా కార్యావర్గం భాద్యతలను పెంచిందని, సమర్థవంతముగా పనిచేసి రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతామని తెలియజేసినారు. సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి, సహాయ కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచారకార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, రాష్ట్ర కౌన్సిలర్ బి. జగపతిరావు, జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణరెడ్డి, జిల్లా కౌన్సిలర్స్ తాడిశెట్టి సుదర్శన్, బొలుసాని సత్యనారాయణ గారలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పెద్దలు చోలేటి భాస్కర్ చారి, బాషా నాయక్, వారికిప్పల శ్రీను, రెడ్డి కోటేష్, శివ, తుటుపల్లి శ్రీనివాస్, రంజాన్ బేగ్ మరియు పెన్షనర్స్ మిత్రులు, ఫ్యామిలీ పెన్షనర్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని ఇంటికి లోకేష్



**జయభేరి, విజయవాడ, అక్టోబరు 5:**
తన పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మన్నించిన ఏపీ మంత్రి నారా లోకేశ్ శనివారం అకస్మాత్తుగా వారి ఇంట ప్రత్యక్షం కావడంతో ఆ అభిమాని నోట మాటరాలేదు. వివరాల్లోకి వెళితే... యువగళం పాదయాత్రలో భాగంగా 2023 ఆగస్టు 20వతేదీన నారా లోకేశ్ విజయవాడ నగరంలో నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఆరోజు విజయవాడలో లోకేశ్ ప్రారంభించిన పాదయాత్ర మరుసటిరోజు (21.8.2023) తెల్లవారుజామున 3.30గంటల వరకు కొనసాగింది. విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ (భవ్య) అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం తెలిపింది. యువగళం యాత్ర ద్వారా లోకేశ్ అభిమానిగా మారిన భవ్య... తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేశ్ కు ఆహ్వానపత్రిక పంపించింది. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కల్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేశ్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేశ్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు. లోకేశ్ ను చూసి వారి ఉద్వేగానికి గురయ్యారు.




# యువత వ్యాపారంలో రాణించాలి

- మన అడ్డా టీ టైం ప్రారంభోత్సవంలో నిర్వాహకుడు పాశం గణేష్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 05 :**

రంగా రెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీలోని చేగూర్ రోడ్డు, తిమ్మాపూర్ పెట్రోల్ బంక్ పక్కన పాశం గణేష్ నూతనంగా ఏర్పాటు చేసిన మన అడ్డా టీ టైం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి హాజరై మన అడ్డ టీ టైంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యం కాకుండా స్వయం కృషితో ఎదగాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ,మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్సీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్స్ చంద్రకళ రాజేందర్ గౌడ్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, మాధవి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్లు ఏనుగు జనార్ధన్ రెడ్డి, మాధవ రెడ్డి, మాజీ ఎంపిటిసి నర్సిములు గౌడ్, నాయకులు పెద్దాపురం కృష్ణయ్య, నాగరాజు, భాస్కర్ మిస్కిల్, అక్కి వానిగూడ వానిగూడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మారనున్న ఆ 26 రోడ్లు



**జయభేరి, విశాఖపట్టణం, అక్టోబరు 5:**

విశాఖపట్నంలో రోడ్ల సదుపాయాలను మెరుగుపరిచే దిశగా వీఎంఆర్డీఏ కీలక నిర్ణయం తీసుకుంది. రూ.174 కోట్లతో ఏడు రహదారులను నిర్మించనుంది. ఈ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలపగా.. వీఎంఆర్డీఏ టెండర్లను కూడా ఖరారు చేసింది. తాజాగా పనులు ప్రారంభించేందుకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ రహదారులను భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ఒత్తిడిని తగ్గించేందుకు నిర్మించనున్నారు.విశాఖపట్నంలో రహదారి మౌలిక సదుపాయాలకు సంబంధించి కీలకమైన అడుగు పడింది. రూ.174 కోట్లతో ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ టెండర్లను ఖరారు చేయటంతో పాటుగా నిర్మాణ పనులను ప్రారంభించింది. 27 కిలోమీటర్ల మేరకు ఈ రహదారుల నిర్మాణం చేపట్టనున్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానించే జాతీయ రహదారిపై ప్రయాణీకుల రద్దీని సులభతరం చేసేందుకు ఈ రోడ్లను నిర్మించనున్నారు.భోగాపురం చుట్టుపక్కల ప్రాంతాలైన భీమిలి, ఆనందపురం, గంభీరం, అడవివరంసోంత్యం వంటి ప్రాంతాలలో ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. వీఎంఆర్డీఏ , జీవీఎంసీ, రోడ్లు, భవనాల విభాగం సంయుక్తంగా ప్రతిపాదించిన 15 రోడ్లలో.. ఈ మేరకు ఏడు రోడ్లకు ప్రభుత్వం నుండి ఆమోదం లభించింది. వీటి పనులకు వీఎంఆర్డీఏ టెండర్లను ఖరారు చేసింది.2024లో విశాఖపట్నంలో జరిగిన సమీక్షా సమావేశంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. కనెక్టింగ్ మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధికి అనుగుణంగా కనెక్టివిటీని మెరుగుపరచాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే కొన్ని నెలల క్రితం, ఏడు మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధికి వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా.. ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా వీఎంఆర్డీఏ విశాఖపట్నంను అభివృద్ధి చేస్తుందని VMRDA చైర్మన్ ఎం. ప్రణవ్ గోపాల్ ఇటీవల వెల్లడించారు. ఇందులో భాగంగా విశాఖపట్నంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు కీలకమైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.మరోవైపు ఈ ఏడు రోడ్లు త్వరలో అందుబాటులోకి రాబోయే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానించే జాతీయ రహదారి మీద ప్రయాణ ఒత్తిడిని తగ్గించే ముఖ్యమైన మార్గాలు. అలాగే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరగా చేరుకోవడానికి ప్రయాణికులకు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. మరోవైపు ఈ ఏడు రోడ్లను ఒకే ప్యాకేజీ కింద పూర్తిచేయాలని వీఎంఆర్డీఏను ప్రభుత్వం ఆదేశించింది. వీటి వ్యయం రూ. 100 కోట్లు దాటిన నేపథ్యంలోఇంజనీరింగ్ ప్రొక్యూర్మెంట్ అండ్ కన్స్ట్రక్షన్' కాంట్రాక్ట్ మోడల్ కింద ఏడు రోడ్లకు టెండర్లను ఒకే టెండర్‌గా పిలిచారు. తాజాగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , వీఎంఆర్డీఏ అధికారులు సింహాచలం సమీపంలోని అడవివరం ప్రాంతంలో ఈ పనులకు శంకుస్థాపన చేశారు.అడవివరం గండిగుండం.. చిప్పాడ పోలిపిల్లి.. నేరెళ్లవలస తాళ్లవలస.. బోయపాలెం మంగమారిపేట.. పరదేశిపాలెం గంభీరం.. శివశక్తి నగర్ ఉడా హరిత ప్రాజెక్టు.. గంభీరం హైవే.. వరకు 26 కిలో మీటర్ల మేరకు ఈ రహదారులను నిర్మించనున్నారు. ఇక రహదారుల నిర్మాణంలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోయేవారికి టీడీఆర్ లు ఇస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా ఈ రోడ్లు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# ఆరోగ్య శ్రీ నిధులు వెంటనే విడుదల చేయాలి

**జయభేరి, హైదరాబాద్ :**

ఆరోగ్యశ్రీని నేను 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళు మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27 092023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్ లో విలీనం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్ లో కలిపారు మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు.

# గత ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించాలి

**జయభేరి, గార్ల, అక్టోబర్ 5:**



షెడ్యూల్డ్ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ, ఎస్సీలకు గత ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించి రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలోని విశ్వ జంపాల న్యాయవాద కార్యాలయంలో పలు పార్టీల నేతలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ,వార్డు సభ్యులకు బీసీ,ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని గుర్తు చేశారు.ప్రభుత్వ అధికారులు షెడ్యూల్డ్ ప్రాంత జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ,ఎస్సీ వర్గాల రిజర్వేషన్లను విస్మరించారని ఆయన తెలిపారు.మహబూబాబాద్ జిల్లా గెజిట్ నోటిఫికేషన్ నెంబర్ ఈ1/55/2025, తేదీ 2792025 లో అధికారులు గార్ల మండలంలోని ఎంపీటీసీ, వార్డు సభ్యులపై బీసీ,ఎస్సీ వర్గాల రిజర్వేషన్లను విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ ప్రాంత జిల్లాలో నివసిస్తున్న బీసీ,ఎస్సీ వర్గాల రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం 2018 ని అమలు పరుస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ ప్రాంత జిల్లాలో నివసిస్తున్న బీసీ, ఎస్సీ వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియా జిల్లాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలి, లేదా బీసీ ఎస్సీ వర్గాలకు మునుపటి రిజర్వేషన్ వ్యవస్థను పునరుద్ధరించాలని భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ లకు వినతి పత్రాలు పంపుతూ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు,సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, సిపిఐ నాయకులు పోతుల నరసింహారావు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, గుల గట్టు బాబు, యాదవ సంఘం జిల్లా నాయకులు సూత్రపు రాజు యాదవ్, బీసీ సంఘం నాయకులు చిలక నరసయ్య, మీగడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ పై ప్రశాంత్ కిషోర్ అక్కసు ఎందుకు

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 5:**




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తే ఒక అర్థం ఉంది. కేటీఆర్ విమర్శలు చేస్తే దానికో పరమార్థం ఉంది. హరీష్ రావు ఆరోపణలు చేస్తే దాని వెనుక ఒక కారణం ఉంది. కానీ రేవంత్ మీద ప్రశాంత్ కిషోర్ ఆరోపణలు చేయడం.. తీవ్రస్థాయిలో మండిపడడం.. అన్నిటికంటే మించి ఓడిస్తానని శపదాలు చేయడం నిజంగా తెలంగాణ, బీహార్ రాజకీయాలలో సంచలనం సృష్టిస్తున్నాయి.బీహార్ లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రశాంత్ కిషోర్ జన్ సూరజ్ అనే పార్టీని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ తనకు మాత్రమే సాధ్యమైన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. దీనికి తోడు జాతీయ న్యూస్ చానల్స్ లో ముఖాముఖిలలో పాల్గొంటున్నారు. తాజాగా ఓ జాతీయ న్యూస్ ఛానల్ నిర్వహించిన ముఖాముఖిలో ప్రశాంత్ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలపై ఆయన మాట్లాడారు.బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ పోటీ చేస్తోంది. మేము ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించబోతున్నాం. అధికార పార్టీ మీద.. ప్రతిపక్ష పార్టీ మీద బీహార్ ప్రజలు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. అటువంటి వారికి మా పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా ఉంది. కచ్చితంగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం. బీహార్ రాష్ట్రంపై ఉన్న వలస అనే ముద్రను చెరిపి వేస్తాం. మా వంతు అభివృద్ధిని చేసి చూపిస్తామని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు..ఇంటర్వ్యూ మధ్యలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ ప్రస్తావన వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు." బీహార్ ప్రజలను రేవంత్ కించపరిచి మాట్లాడారు. తెలంగాణ డిఎన్ఏ, బీహార్ రాష్ట్ర డిఎన్ఏ గురించి చాలా దారుణమైన వ్యాఖ్యలు చేశారు. అటువంటి వ్యక్తిని కచ్చితంగా ఓడించాలి. ఆయనను ఓడించడానికి నేను కచ్చితంగా తెలంగాణ వెళ్తాను. ఈ విషయంలో రాహుల్ గాంధీ అడ్డుపడినా ఒప్పుకోను. చివరికి నరేంద్ర మోడీ చెప్పినప్పటికీ వెనుకాడను. బీహార్ ప్రజల అస్తిత్వాన్ని దెబ్బకొట్టే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి పై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని" ప్రశాంత్ కిషోర్ పేర్కొన్నారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియోలను గులాబీ అనుకూల సోషల్ మీడియా గ్రూపులు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నాయి. గతంలో ప్రశాంత్ కిషోర్ గులాబీ పార్టీకి పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఇచ్చిన సలహాలను గులాబీ పార్టీ పట్టించుకోలేదు. పైగా మల్లన్న సాగర్, ఇతర ప్రాజెక్టులను ప్రశాంత్ కిషోర్ సందర్శించడం అప్పట్లో చర్చకు దారి తీసింది.



# బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ కల్పించాలి

- పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పించడం అంటే బీసీలను మోసం చేసినట్లే
- సీఎం కూర్చి కాపాడుకునేందుకే బీసీ నినాదం
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ సుమితా చందు నాయక్

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 05 :**

బీసీల ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకొని చట్టబద్ధంగా 42% శాతం రిజర్వేషన్లు కల్పించడం మంచి పరిణయమే. కానీ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం మరోసారి బీసీలను మోసం చేసినట్లే అవుతుందని ఉప్పరిగడ్డ మాజీ సర్పంచ్ సుమిత చందు నాయక్ ఉన్నారు. రాజ్యాంగబద్ధంగా బీసీల ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మాయ మాటలు చెప్పి బీసీలను మరో మారు మోసం చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేకపోవడం కనిపిస్తుందని అన్నారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణపై రెండుసార్లు రిజర్వేషన్లను మార్చడం నాయకుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు.

# అక్రమ బర్మావాసులను పంపించాలి

**జయభేరి, రంగారెడ్డి:**

బాలాపూర్ ప్రాంతంలో బర్మావాసులు నివసిస్తున్నారు. రిఫ్యూజీ అంటే వేరే దేశం నుండి వలస వచ్చి భారత దేశం లో జన జీవనం కొనసాగించటం. వారికి భారత దేశ ఆధార్ కార్డ్ , ఓటరు కార్డ్లు వుండకుడదు. వాటిని వారు అక్రమంగా పొందితే భారత దేశ సంస్కృతి ప్రకారం నేరస్తులు అవుతారు. వారికి కోవా సంస్థ అన్ని సహాయ సహకారాలు అందిస్తున్నది. వారు భారత దేశం లోని బాలాపూర్ ప్రాంతంలో దాదాపు నాలుగు వేల నుండి ఆరు వేల వరకు ఉంటున్నట్లు సమాచారం. వారు పని చేసుకొని లేదా కూరగాయలు అమ్ముకొని తమ జీవనం కోన సాగించాలి. వారు ఇక్కడ ఎలాంటి ఆస్తులు కొనటం గానీ అమ్మటం కానీ కొనసాగించరాదు. దీనికి విరుద్ధంగా కొందరు బర్మా దేశం నుండి అక్రమంగా వలస వచ్చి కలకత్తా నుండి హైదరాబాద్ చేరుకొని ద్విచక్ర వాహనం చెల్లుబాటు అయిన వాటిని కొనుగోలు చేసి వాటిని కచ్చ రిక్షా మార్చి రాత్రిళ్ళు తిరుగుతూ వస్తున్నారు. ఈ మధ్య కాలం లో కొన్ని ద్వి చక్ర వాహనాలు మాయం అవ్వటం జరిగింది కానీ అధికారులు బర్మా వాసుల పై దృష్టి సారించడం లేదు .వారు ఇదే అదను చూసుకొని అక్రమాలకు పాల్పడుతూ ఉన్నట్లు సమాచారం. వారు ఉన్న ప్రదేశంలో ఎవ్వరు పోలేరు అలాంటి పరిస్తులు ఉన్నాయి అలాగే వీరిలో ఐఎస్ఐ ఏజెంట్లు ఉండటం కూడా జరిగింది. నిందితులను అరెస్ట్ కూడా చేయటం జరిగింది. కొందరు ఆధార్చ, ఓటర్ కార్డు పొందటం తో వారి పై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కుంటరలించారు. ఈ మధ్య కాలం లో మహేశ్వరం ఎమ్మెల్యే గా పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అందేలా శ్రీరాములు ఆఫీస్ పరిసర ప్రాంతంలో ఇద్దరు బైక్ కం రిక్షా లు వేసుకొని అనుమానాస్పదంగా తచ్చాడుతూ ఉండటంతో స్థానికులు పట్టుకొని మీర్పేట పోలీసులకు అప్పగించారు. ఆయన స్వయంగా బాలాపూర్ రోహిన్య కాలనీ చేరుకొని ధర్నా చేశారు. వారిని ఇక్కడి నుండి వెళ్లగొట్టాలి లేకుంటే చాలా క్లిష్ట పరిణామాలు జరుగుతాయి అని అన్నారు ఇప్పటి అయిన అధికారులు వారు వాడే వాహనాలను సీజ్ చేసి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలిని శ్రీరాములు డిమాండ్ చేసారు.

# అరకు పర్యాటకులకు కారివాన్



**జయభేరి, విశాఖపట్టణం:**

విశాఖపట్నం పర్యాటక రంగానికి కొత్త ఆకర్షణగా 'కారవాన్' వాహనం వచ్చింది. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో ప్రారంభించగా.. విశాఖపట్నానికి వాహనం చేరింది. విశాఖపట్నానికి చెందిన శివాజీ అనే వ్యాపారవేత్త రూ.1.4 కోట్లతో ఈ వాహనాన్ని సమకూర్చారు. APTDCతో ఒప్పందం చేసుకున్న తర్వాత దీనిని నడుపుతారు. త్వరలో టూర్ ప్యాకేజీ వివరాలు ప్రకటిస్తారు. APTDC ఒప్పందంతో ఇది అరకులోయ, పాడేరు, లంబసింగి వంటి పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులను తీసుకెళ్తుంది.ఆంధ్ర ప్రదేశ్ టూరిజం ఈ కారవాన్ టూరిజంతో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. పీపీపీ పద్ధతిలో క్యారివ్యాన్ టూరిజంను ప్రారంభించింది. విలాసవంతమైన పర్యాటకాన్ని సామాన్యులకు అందుబాటులోకి తేవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. విశాఖపట్నం నుండి పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఒక ప్రత్యేక కారవాన్ సిద్ధం చేశారు. ఈ కారవాన్ సౌకర్యంపై ప్రకృతి ప్రేమికులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ కారవాన్‌లో స్టార్ హోటల్ రేంజ్ సౌకర్యాలతో వివిధ ప్రదేశాలను చూసేందుకు వీలుగా ఉంటుంది. రాష్ట్ర పర్యాటక రంగానికి ఒక మంచి ప్రోత్సాహకమని చెబుతున్నారు. అయితే ఇప్పటికే వీకెండ్‌లో చిన్న, చిన్న కారవాన్లలో వెళ్లడానికి ప్రయాణికులు ఆసక్తి చూపుతున్నారు. అరకు, పాడేరు, లంబసింగి, వంజంగి, అనంతగిరి, ఒడిశాలోని కొన్ని ప్రాంతాలకు వెళ్తున్నారు. శనివారం ఉదయం బయల్దేరి, ఆదివారం రాత్రికి తిరిగి వస్తున్నారు. ఐదు నుంచి పది మందికి సరిపడేలా, ఏడు సీట్ల కార్లు, 12 సీట్ల వ్యాన్లను కారవాన్లుగా మార్చుతున్నారు. వీటిలో నిద్రపోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సోఫాలు, కుర్చీలు ఉంటాయి. కొన్ని చోట్ల మనమే డ్రైవింగ్ చేసుకునే అవకాశం కూడా ఉంది. కుటుంబంతో కలిసి వెళ్లడానికి చాలా మంది ఇష్టపడుతున్నారు. పర్యటనకు వెళ్లే వారి సంఖ్యను బట్టి ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయి. గాజువాక, మురళీనగర్, మధురవాడ, బీచ్ రోడ్డు ప్రాంతాల నుండి వీటిని తీసుకోవచ్చు.పర్యటనలకు వెళ్లేవారి కోసం ప్రత్యేక వాహనాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారాన్ని స్వయంగా వండుకోవచ్చు. ఇందుకోసం వాహనంలోనే స్టవ్, మినీ కిచెన్ ఉంటాయి. కుటుంబ సభ్యులు సరదాగా కూర్చునేందుకు బల్లలు, కుర్చీలు, పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి. మ్యూజిక్ నైట్, క్యాంప్‌ఫైర్ వంటి వినోద కార్యక్రమాలు కూడా అందిస్తున్నారు. ప్రయాణ దూరం, ఉండే రోజులను బట్టి రుసుము వసూలు చేస్తారు. వివిధ ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కారవాన్‌లను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు.. త్వరలోనే ప్యాకేజ్ వివరాలపై క్లారిటీ వస్తుందంటున్నారు.



## ఓటీటీలోకి వచ్చేస్తున్న బ్లాక్ బస్టర్ హిట్ మిరాయ్..

హనుమాన్ సినిమాతో హీరోగా సక్సెస్ అందుకున్న తేజా సజ్జా.. ఇటీవల మిరాయ్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చారు. డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రంలో మంచు మనోజ్ కీలకపాత్రలో నటించారు. కొన్ని రోజుల క్రితం విడుదలైన ఈ మూవీ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని విజువల్స్, బీజీఎమ్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ముఖ్యంగా తేజా సజ్జా, మంచు మనోజ్ యాక్టింగ్ కు అడియన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమాలోని ప్రతీ సీన్ హైలెట్ అయ్యింది. ఇందులో రితిక నాయక్ కథానాయికగా నటించింది. ఇన్నాళ్లు థియేటర్లలో మంచి రెస్పాన్స్ అందుకున్న ఈ మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు రెడీ అయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జియో హాట్ స్టార్ వేదికగా అక్టోబర్ 10 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ సంస్థ ఓ పోస్టర్ పంచుకుంది. తెలుగుతో పాటు కన్నడ, మలయాళం, హిందీ, తమిళం భాషలలో ఈ సినిమా అందుబాటులోకి రానుంది. దీంతో ఇన్నాళ్లు థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్సైన అడియన్స్ ఇప్పుడు ఈ సినిమాను ఓటీటీలో చూడొచ్చు. కథ విషయానికి వస్తే.. సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలుచుకుని పశ్చాత్తాపడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్ ) కన్ను పడుతుంది. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది..? తొమ్మిదో గ్రంథానికి రక్షణగా ఉన్న అంబిక ఎవరు..? తేజా సజ్జాకు ఆమెకు ఉన్న బంధం ఏంటీ ? అనేది సినిమా.

## వెంకీ సూపర్ హిట్ సినిమా రికార్డులు బద్దలు కొట్టిన ఓజీ



పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో రూపొందిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. డీవీవీ ఎంటర్టైన్‌మెంట్స్ నిర్మాణంలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలకు ముందే విపరీతమైన హైప్ సృష్టించగా, విడుదలైన తర్వాత ఆ అంచనాలకు తగ్గట్టుగానే అద్భుతమైన వసూళ్లు రాబడుతోంది. ప్రీమియర్ షోల నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన ఈ చిత్రం తొలి రోజే రూ.154 కోట్ల గ్రాస్ కలెక్షన్ సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. మూడు రోజుల్లోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా, నాలుగో రోజుకల్లా రూ.252 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు అధికారిక పోస్టర్ ద్వారా తెలియజేశారు.



## సోషల్ మీడియాతో ఫ్యాన్సుకు దగ్గరగా..

చాలాకాలంగా బిగ్ స్క్రీన్ పై సందడి చేయని అను.. ఇప్పుడు సోషల్ మీడియాలో అలరిస్తుంది. అను తండ్రి తంకచన్ ఇమ్మాన్యుయేల్, ఒక ప్రముఖ మలయాళ చిత్ర నిర్మాత. చిన్నతనంలోనే నటనపై ఆసక్తి పెంచుకున్న అను, తన సినీ ప్రస్థానాన్ని బాలనటిగా మొదలుపెట్టింది. అను తొలిసారిగా 2011లో "స్వప్న సంచారి" అనే మలయాళ చిత్రంలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత, 2016లో "యాక్షన్ హీరో బిజు" అనే మలయాళ చిత్రంతో కథానాయికగా అడుగుపెట్టింది. అదే సంవత్సరంలో తెలుగులో "మజ్ను" చిత్రంలో నాని సరసన నటించి, తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది.
ఈ చిత్రంలో ఆమె నటనప్రేక్షకులను మెప్పించింది. తర్వాత ఆమె పవన్ కళ్యాణ్‌తో "అజ్ఞాతవాసి", అల్లు అర్జున్‌తో "నా పేరు సూర్య" వంటి తెలుగు చిత్రాలలో నటించింది, అయితే ఈ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. దాంతో తమిళ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళంలో "తుప్పరివాలన్" (2017)తో అరంగేట్రం చేసిన ఈబ్యూటీ, "నమ్మ వీట్టు పిళ్లై" (2019) చిత్రంతో కమర్షియల్ విజయం సాధించింది. ప్రస్తుతం అను చేతిలో పెద్దగా చెప్పుకోదగ్గ సినిమాలు లేవు. దాంతో సోషల్ మీడియాలోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. తాజాగా అను ఇమ్మాన్యుయేల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



## క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలతో సంచలనం..

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 హోరా హోరీగా సాగుతోంది. మరోవైపు గత సీజన్లలో మాదిరిగానే ఈసారి కూడా వైల్డ్ కార్డ్ ఎంట్రీలు ఉండనున్నాయి. ఇప్పటికే కామనర్స్ విభాగం నుంచి దివ్య నిఖిత హౌస్‌లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో ఐదుగురు కంటెస్టెంట్స్ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నారుని తెలుస్తోది. దివ్వెల మాధురి, అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమ్ రమ్య, సుహాసిని, కావ్య, అమర్ దీప్, ప్రభాస్ శీను, యూట్యూబర్ అఖిల్ రాజ్ లు హౌస్ లోకి అడుగు పెట్టనున్నారని తెలుస్తోంది. వీరితో పాటు ఒక అందాల తార పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె మరెవరో కాదు కొన్ని రోజుల క్రితం టాలీవుడ్ దర్శకులపై క్యాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేసిన ప్రముఖ మోడల్, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ మౌనీషా చౌదరి. ప్రస్తుతం అమెరికాలో ఉంటోన్న ఆమె బిగ్ బాస్ హౌస్ లోకి రావడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది మౌనీషా చౌదరి. కొద్దిరోజుల క్రితం అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' ప్రమోషన్స్ లోనూ పాల్గొందీ అందాల తార. ఆ మధ్యన ఓ టాలీవుడ్ బడా దర్శకుడిపై సంచలన ఆరోపణలు చేసింది మౌనీష. సినిమా అవకాశం ఇస్తానని చెప్పి తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ వాపోయింది. సదరు డైరెక్టర్ తన థైస్ సైజ్ గురించి అడిగాడని, ఆ సమయంలో ఆ ఆఫర్‌ను తిరస్కరించినప్పటికీ, ఆ డైరెక్టర్ ఇప్పుడు పెద్ద స్టార్స్‌తో పెద్ద సినిమాలు తీస్తున్నాడని పేర్కొంది.

## పుట్టపర్తిలో విజయ్ దేవరకొండ.. ఘన స్వాగతం ట్రస్ట్ సభ్యులు





టాలీవుడ్ హిట్ పెయిర్.. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెళ్లి పీటలు ఎక్కబోతున్నారు. నిన్న వీరి నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లోని విజయ్ స్వగృహంలో జరిగింది. రెండు కుటుంబాల పెద్దలు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వీరి ఎంగేజ్‌మెంట్ జరిగింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వివాహానికి ముహూర్తం కుదిరినట్లు తెలుస్తోంది.'గీత గోవిందం' సినిమాలో కలిసి నటించిన వీరు హిట్ పెయిర్‌గా నిలిచారు. ఆ తర్వాత 'డియర్ కామ్రేడ్'లోనూ నటించారు. వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నట్టు పలుమార్లు వార్తలు రాగా తాము స్నేహితులం మాత్రమేనని చెబుతుండేవారు. అయినా పలు వేడుకలకు కలిసి వెళ్లడంతో రూమర్స్ వస్తూనే ఉండేవి. ఇప్పుడు అభిమానులకు సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చినట్టైంది. టాలీవుడ్‌లో ఎప్పటినుంచో చక్కర్లు కొడుతున్న ప్రేమ ప్రచారానికి వీరు తెరదించారు. తమ మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమే కాదని స్పష్టం చేస్తూ, ఈ జంట ఒకరికొకరు ఉంగరాలు మార్చుకున్నారు. ఇరు కుటుంబాల పూర్తి అంగీకారంతో నిశ్చితార్థ వేడుకను చాలా ప్రైవేట్‌గా నిర్వహించారు. ప్రస్తుతం వీరిద్దరు కలిసి రాహుల్ సంకృత్యాన్ డైరెక్షన్‌లో నటిస్తున్నారు.
కాగా తాజాగా సత్యసాయిబాబా మహాసమాధి దర్శనార్థం కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తి ప్రశాంతి నిలయానికి వెళ్లారు విజయ్ దేవరకొండ. శాంతిభవన్లో విజయ దేవరకొండకి సత్యసాయి ట్రస్ట్ ప్రతినిధులు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు విజయ్ దేవరకొండ.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**